

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. లైక్, సబ్‌స్క్రైబ్, షేర్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 249 | కర్నూలు | గురువారం అక్టోబర్ 09 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**మంటల్లో ఆరుగురు దుర్మరణం**
**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**
**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**
**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**




కోనసీమ,అక్టోబర్8: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

**ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు**
**ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు**
**తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ**

ముంబై,అక్టోబర్8(ఆర్ఎన్ఎ): 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల



తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు.

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**

అమరావతి,అక్టోబర్8: కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు



త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

అమరావతి,అక్టోబర్8: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు

**వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం**
**రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్**



అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ÷ూఎఖ౹ల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# జగన్ కోట్ల రూపాయులు దోచుకున్నారు..

పశ్చిమ గోదావరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకెళ్తోందని జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను బ్యాంకులో జగన్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. లబ్ధిదారుల నెత్తిన జగన్ అప్పుల భారం మోపారని విమర్శించారు. టిడ్కో గృహాలలో మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. వైసీపీ గత ప్రభుత్వంలో మున్సిపాలిటీల నిధులను సైతం దారి మళ్లించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. పట్టణాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. కల్తీ లిక్కర్, ఇసుక, గనులు, విలువైన భూముల ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా జగన్ సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని మంత్రి రామానాయుడు ధ్వజమెత్తారు.

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

**జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు**
**ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా**

న్యూఢిల్లీ,అక్టోబర్8: దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని



ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రంజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# ఏపీ ప్రజలకు అలర్ట్.. మరోసారి భారీ వర్షాలు..



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## భారత్ వైపు చూస్తున్న ప్రొఫెషనల్స్

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ డోనల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం అక్కడ ఉంటున్న నిపుణులైన భారతీయుల్ని వెనక్కి తీసుకురావచ్చన్న ఆలోచనను ఇక్కడి పాలకుల్లో కల్పించింది. విదేశాల్లో ఉంటున్న భారతీయులు స్వదేశానికి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండే అధికారి ఒకరు చెప్పారు. హెచ్1బీ వీసాలు అమెరికాకు ఉపయోగపడతాయని, వాటి దరఖాస్తు ఫీజు పెంచడం వల్ల అంతర్జాతీయ ప్రతిభను భారతదేశంవైపు ఆకర్షించే అవకాశం ఏర్పడుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యుడొకరు చెప్పారు. 30 ఏళ్లుగా టెక్నాలజీ, మెడికల్, ఇతర ఇన్నోవేటివ్ రంగాలలో భారత్ నుంచి వలస వెళ్లిన అత్యంత ప్రతిభావంతులైన నిపుణులను రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ద్వారా తిరిగి రప్పించాల్సిన సమయం ఆసన్నమైంది. అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో వలసదారులు, ముఖ్యంగా భారతీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు ప్రవాసులను ఈ దిశగా ఆలోచించేలా చేస్తోందని చెప్పడానికి కొన్ని సంఘటనలు ఉన్నాయి. అయితే లక్షల మందిని బెల్లేవ్ నుంచి బెంగళూరు తీసుకురావడం చెప్పినంత తేలిక్కాదని కొంతమంది నిపుణులు అన్నారు. అమెరికా తర్వాత.. యూరప్, ఆస్ట్రేలియాలోనూ భారతీయులకు నిరసనలు ఎందుకు ఎదురవుతున్నాయి? 20 ఏళ్ల కిందట అమెరికాలో స్థిరపడిన కొంతమంది భారతీయుల్లో నితిన్ హాసన్ ఒకరు. గతేడాది ఆయన బెంగళూరు రావాలని హఠాత్తుగా నిర్ణయం తీసుకున్నారు. అయితే అదంత తేలికైన నిర్ణయం కాదు. ఎందుకంటే, మెటాలో లక్షల రూపాయల జీతాన్ని వదులుకుని భారత్‌లో అనిశ్చితిలో ఉన్న స్టార్టప్‌ల రంగంలోకి వెళ్లాలని తీసుకున్న నిర్ణయమది. సొంతంగా ఏదో ఒకటి చేయాలని అనుకునేవాడిని. అయితే వలసదారుడిగా అమెరికాలో అందుకు నాకున్న స్వేచ్ఛ చాలా తక్కువ" అని ఆయన చెప్పారు. ఆయన భారత్ తిరిగొచ్చిన తర్వాత రెండు స్టార్టప్‌లు ప్రారంభించారు. ఇందులో అమెరికాలో స్థిరపడిన భారతీయులు "స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే భావోద్వేగ, ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్లను అధిగమించడంలో సాయపడే బీ2ఐ (బ్యాక్2 ఇండియా) అనే ప్లాట్‌ఫామ్ కూడా ఉంది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక వలసదారులతో వ్యవహరిస్తున్న తీరు చూసి, అమెరికా వెళ్లాలని భావిస్తున్న అనేకమంది తమకు ఫోన్ చేస్తున్నారని, హెచ్1బీ గొడవల వల్ల ఇది ఇంకా పెరగవచ్చని ఆయన బీబీసీతో చెప్పారు. తమకు ఇకపై గ్రీన్ కార్డు రాకపోవచ్చని అనేకమంది నిపుణులు భావిస్తున్నారు. బ్యాక్2 ఇండియాను సంప్రదిస్తున్న వారి సంఖ్య పెరిగింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన తర్వాత మాకు వచ్చే కాల్స్ మూడురెట్లు పెరిగాయి. గత 6 నెలల్లో 200 మందికి పైగా ఎన్ఆర్ఐలు, తిరిగి రావడానికి ఉన్న అవకాశాల గురించి అడిగారు" అని హసన్ చెప్పారు. అమెరికా యూనివర్సిటీల్లో భారతీయ ప్రతిభావంతుల కోసం వెదుకుతున్న వాళ్లు ఈ మార్పు నిజమేనంటున్నారు. "ఐవీ లీగ్ యూనివర్సిటీల్లో చదువుతూ, చదువు పూర్తైన తర్వాత ఇండియా వెళ్లిపోవాలని భావిస్తున్న విద్యార్థుల సంఖ్య ఈ సీజన్‌లో 30శాతం పెరిగింది" అని బీడీఓ ఎగ్జిక్యూటివ్ సెర్చ్ సీఈఓ శివానీ దేశాయ్ చెప్పారు. ఈ అనిశ్చితి భారత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అమెరికాలో తమ కెరీర్ గురించి తీవ్రంగా ఆలోచించేలా చేస్తోందని ఆమె అన్నారు. "అనేకమంది ఇప్పటికే ఇక్కడ స్థిరపడినప్పటికీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర సీనియర్ మేనేజర్లు భారత్‌కు వెళ్లిపోవడాన్ని సీరియస్‌గా ఆప్షన్‌గా భావిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది'' అని దేశాయ్ చెప్పారు. భారత్‌లోని బహుళజాతి కంపెనీల రిమోట్ కార్యాలయాలు లేదా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) పెరిగాయి. ఈ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉండటం కూడా సొంత దేశానికి వెళ్లాలనుకునే భారతీయుల ఆలోచనకు బలం చేకూరుస్తోంది. టెక్ నిపుణులకు అమెరికా ద్వారాలు మూస్తే, ఈ కార్యాలయాలు అలాంటి నిపుణులకు కేంద్రంగా మారవచ్చు. దీని వల్ల జీసీసీలు ప్రతిభావంతులకు మరింత ఆకర్షణీయంగా మారతాయని అస్సెట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ తెలిపింది. అమెరికాకు వలస వెళ్లిన మేథో సంపత్తిని తిరిగి తీసుకు రావడానికి ప్రభుత్వం వైపు నుంచి సీరియస్‌గా ప్రయత్నం జరగాలని, అయితే ప్రస్తుతం అది కనిపించడం లేదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహదారుగా పని చేసిన సంజయ్ బారు చెప్పారు. "తాను వెనక్కి రప్పించాలని భావిస్తున్న అగ్రశ్రేణి శాస్త్రవేత్తలు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను విదేశాలకు వెళ్లి గుర్తించాలి. ఈ ప్రయత్నం ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నుంచి జరగాలి'' అన్నారు. అంతరిక్షం, అణు సాంకేతికతవంటి రంగాలలోని ప్రతిభావంతుల్ని స్వదేశానికి తీసుకురావడానికీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేయడానికీ భారత తొలి ప్రధాని నెహ్రూ ఆ రోజుల్లో ఇలాగే చేశారని సంజయ్ బారు గుర్తు చేశారు. ఇక్కడి ప్రతికూలతలు అంటే చట్టపరమైన నిబంధనలు, అధికార యంత్రాంగపు నిర్లక్ష్య వైఖరి, వ్యాపారానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించకపోవడం వంటివి దశాబ్దాలుగా సంపన్నులు, అధిక సంపాదన కలిగిన భారతీయులు వలస వెళ్లి పోవడానికి ప్రధానమైన కారణాలు. 2020 నుంచి దాదాపు 5 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు పౌరసత్వం వదులుకోవడం, ఇతర దేశాలలో స్థిరపడుతున్న మిలియనీర్లు అధికంగా ఉన్న టాప్ 5 దేశాలలో భారత్ కూడా ఒకటి. విదేశాల్లో ఉన్న భారతీయులను తిరిగి తీసుకు వచ్చే విషయంలో ప్రభుత్వం నిజంగా సీరియస్‌గా ఉంటే, అనేక అడ్డంకులను తొలగించాలని హసన్ అన్నారు. ఇందులో సరళమైన పన్నుల విధానం, స్పెషల్ స్టార్టప్ వీసాలవంటి ప్రోత్సాహకాలతోపాటు, మౌలిక సదుపాయాలు, పెరిగిపోతున్న పట్టణ రద్దీ వంటి సమస్యలను కూడా పరిష్కరించాల్సి ఉంటుంది.

# గొల్లపాలెం -కుయ్యేరు రోడ్డు పనులు చేపట్టాలని విద్యార్థులు మానవహారం

**గొల్లపాలెంలో ప్లకార్డులతో నిరసన, ఆందోళనలు**
**ప్రభుత్వం స్పందించి వెంటనే పనులు పునః ప్రారంభించాలి**





కాజులూరు, అక్టోబర్ 8( శ్రీచక్ర) గొల్లపాలెం-కుయ్యేరు ప్రదాన రహదారి పునః నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆధ్వర్యంలో గొల్లపాలెంలో కాజులూరు రోడ్డు సెంటర్లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడికి హాజరైన కదలి రాంపండు, మాధవరపు నానాజీ, షాజహాన్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడుతూ గత 2012 నుంచి ఈరోడ్డు పాడైందని, గొల్లపాలెం నుంచి కుయ్యేరు రోడ్లో ఉన్న చేదువాడ పంట కాలవ వంతెన, కాజులూరులో అంద్రంగి డ్రెయిన్ ఈరెండు చోట్ల వంతెనలు పాడై ప్రయాణం కష్ట భరితం అయిందని అన్నారు. గ్రామాల్లో ఉన్న లింకు రోడ్లు పాడైనప్పటికీ గత ప్రభుత్వం ఈ రోడ్లు వేయలేదని, మొదలు పెట్టినప్పటికీ పూర్తి చేయలేదని, కూటమి ప్రభుత్వం అయినా ఈ పనులు పూర్తి చేస్తారని ప్రజలందరూ ఆశించి ఓట్లు వేశారని అన్నారు. నేటికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినప్పటికీ ఏ పనులు పూర్తి కాలేదన్నారు. ఈరహదారి విషయంలో మంత్రి సుభాష్ ఇచ్చిన హామీ సైతం అమలులోకి రాలేదని అన్నారు. ఈ రోడ్డు బాగాలేని కారణంగా మండలానికి వచ్చే ఉద్యోగులు, ఉపాధ్యాయులు తోపాటు ఇతర పనులు కోసం ప్రజలు అలాగే మండలం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే మండలకేంద్రానికి ఆర్టీసీ కను మరుగైందనిఅన్నారు . ఉచిత బస్సు పథకం మహిళలకు దూరమైందని అన్నారు. ఇప్పటికే దశలవారీగా అనేక రూపాల్లో ఈ రోడ్డు కోసం కార్యక్రమాలు చేస్తున్నామని అయినా ప్రభుత్వంలో చలనం లేని కారణంగా ఈరోజు విద్యార్థులతో ఈ మానవహారం నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము కాలేజీకి సైకిల్, స్కూటర్లపై రావాలంటే వాహనాలు పాడవుతున్నాయని, అలసట ఎక్కువ అవుతుందని వాపోయారు. సంవత్సరాలు తరబడి నిర్లక్ష్యం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరియు వంతెన నిర్మాణాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్లే కార్డులు చేతబుని నినాదాలు చేసారు. మానవహారంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడికి నిరసన







రామచంద్రపురం, అక్టోబర్ 8( శ్రీచక్ర)సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి నిరసనగా రామచంద్రపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై మతోన్మాదుల దాడిని ఖండిస్తూ, బుధవారం రామచంద్రపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు, దళిత నాయకుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు బి. సిద్ధూ, ఎం. రాము, వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్టేఅని దాడికి పాల్పడిన నిందితుడు రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. అతనిని న్యాయవాద హోదా నుండి భర్తరఫ్ చేయాలని ప్రభుత్వంపై, బార్ కౌన్సిల్‌పై డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు ముందుగా నేతలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, దళిత నాయకులు వెంటపల్లి రామకృష్ణ, పైన సుధాకర్, మైనార్టీ నాయకులు జుల్ఫి, షఫీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాజా రెడ్డి, అంబటి కృష్ణ వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాణసంచా అగ్ని ప్రమాదం బాధాకరం:రాష్ట్ర హోంమంత్రి అనిత

**మృతుల కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని భరోసా**
**మృతుల కుటుంబాలకు సానుభూతి పరిహారం త్వరలో ప్రకటిస్తాం**







రాయవరం అక్టోబర్ 8 ( శ్రీచక్ర)కొమరిపాలెం శివారు వి. సావరం లో శ్రీ గణపతి ఫైర్ వర్క్స్ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 7 గురు మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత అన్నా రు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కోనసీమ జిల్లా బాణసంచా తయారీ కేంద్రానికి వచ్చే ఏడాది వరకు అనుమతి ఉందని ఇలాంటి ప్రమా దాలు జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటా మని తెలిపారు విద్యుదాఘాతం వల్లే ప్రమాదం జరిగిందని బాధితులు చెప్పడం జరిగిం దన్నారు మృతుల కుటుం బాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు మృతుల కుటుంబాలకు త్వరలో పరిహారం ప్రకటిస్తామ న్నారు బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు ముందస్తు జాగ్రత్త నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు బాణ సంచా తయారుచేసే కార్మికులకు బీమా కల్పిం చేలా చూస్తామన్నారు బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు తనిఖీ చేయాలని అధికా రులను ఆదేశించడం జరిగిందన్నారు అయిన ప్పటికీ దురదృష్టవశాత్తు ఇటువంటి సంఘటనలు జరగడం బాధాక రమన్నారు ఆమె తొలుతగా కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి సావరం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్స్ తయారీ కేంద్రం పరిశీలించిన అనిత సహాయ చర్యలు, ఇతర వివరాలు తెలుసుకున్నారు. బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు సంఘటన తెలిసిన వెంటనే ఆమె హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలాన్ని చేరు కొని సంఘటనకు గల కారణాలను పరిస్థితిని స్థానిక అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసు కున్నారు లింగం చిన్న బాబు, వాసంశెట్టి విజయలక్ష్మి, చిట్టూరి యామిని అనే క్షతగాత్రు లను కాకినాడ జిజిహెచ్కు మెరుగైన వైద్య సేవల నిమిత్తం తరలిం చారు. ఉన్న ఆసుపత్రులకు తరలించడం జరిగింది. బాధిత కుటుంబాలకు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిం చాలని ఆదేశించడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతిని తెలిపారు. విద్యుత్ ఘాతంతో జరిగిన ఈ దురదృష్టకర సంఘ టనలో ఆరుగురు కార్మికు లు సజీవ దహనం కావడం బాధాకర మన్నారు. గాయ పడిన వారు త్వరగా కోలు కోవాలని ఆమె భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండ పేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహు ల్ మీనా, ఆర్డీవో దేవరకొండ అఖిల, జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన శాఖ అధికారి సారథి, డీఎస్పీ మురళీమోహన్ తదిత రులు పాల్గొన్నారు

## నూతన సంస్కరణలు కోసం అవగాహన



రామచంద్రపురం, అక్టోబర్ 8( శ్రీచక్ర)రామచంద్రపురంలో గల కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిఎస్టీ 2.0 లో వచ్చిన నూతన సంస్కరణలు, వాటి ద్వారా ప్రజలు పొందే ప్రయోజనాల్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తోపాటు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఎకనామిక్స్, కామర్స్ విభాగం తరపున ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.వి. ఆర్. రాజు పాల్గొని ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నూతన సంస్కరణల వల్ల ప్రజలకు అనేక రకాల ప్రయోజనాలు చేకూర్తున్నాయని, ధరలు తగ్గడం వల్ల మధ్యతరగతి కుటుంబసభ్యులు అధికంగా లాభాన్ని పొందడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా పోటీల్లో మొదటి స్థానంలో బి. నవ్య, రెండవ స్థానంలో పి. భవాని, మూడో స్థానంలో పి.సాయి రోహిత్ పోటీల్లో గెలుపొందారు. మున్సిపల్ కమిషనర్ రాజు ,కళాశాల ప్రిన్సిపల్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో జిఎస్టీ వల్ల ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఆర్థిక స్వావలంబన తీసుకువచ్చిందనే విషయాలను చక్కగా వివరించారు.

## అగ్ని ప్రమాదం పట్ల మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి.



రామచంద్రపురం, అక్టోబర్ 8( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు . ఈసందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితు లకు తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లాకలెక్టర్ ను ఆదేశించినట్లు పేర్కొన్నారు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు చరవాణి ద్వారా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్న ఆయన తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాణాసంచా తయారీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. అనుమతులు లేని బాణాసంచా తయారీదారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ ఈసందర్భంగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందనిఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగడ గణేష్‌కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1,00,000/- జరిమానా

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

అనకాపల్లి (చోడవరం), అక్టోబర్ 8: గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగడ గణేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో ఇంకా 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష విధిస్తూ, చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ ఈరోజు తీర్పు వెలువరించారు.

కేసు నేపథ్యం: 2015 నవంబర్ 11న ఉదయం 10 గంటల సమయంలో, చోడవరం పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఎస్సై బి.రమణయ్య సిబ్బందితో కలిసి చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద పక్కా సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో, వడ్డాది గ్రామం వైపు నుండి నిందితుడు ప్రగడ గణేష్ ఒఖ 05 ఒఖ 2799 నంబరు గల కారులో 5 గోనె బస్తాలలో 100 కిలోల గంజాయి రవాణా చేస్తున్నాడు. పోలీసులు రావడాన్ని గమనించిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటపడి పట్టుకుని చోడవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 153/2015 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు పాడేరు పరిసర ఏజెన్సీ ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, గోనె బస్తాలలో నింపి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు రవాణా చేస్తున్నట్టు తేలింది. పోలీస్ బృందం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. ఈ కేసులో అప్పటి ఎస్సై బి.రమణయ్య సమగ్ర దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, వాదనల ఆధారంగా న్యాయస్థానం ఈ రోజు పైశిక్షను విధించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, గంజాయి కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పోలీసు శాఖకు విజయంగా అభివర్ణిస్తూ, ఈ కేసులో కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై బి.రమణయ్యకి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావుకి, చోడవరం పోలీసులకు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## శ్రీ మంజీరా హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ



కర్నూలు, అక్టోబర్ 8 (శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్ లో మంజీరా హాస్పిటల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు వసీం, విజయలక్ష్మి, సౌజన్య, శ్రీహరి, నెమలి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అర్చన మాట్లాడుతూ 24 గంటలు ఆర్థోపెడిక్ సర్వీసెస్లు అన్ని ఎమర్జెన్సీ కేసులు చూడబడతాయన్నారు. అంతేకాకుండా హాస్పిటల్లో ప్రముఖ వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. కావున ప్రజలు మన హాస్పిటల్ కి వచ్చి మంచి వైద్యము ను పొందాలన్నారు. కార్యక్రమంలో ఎండి ప్రసాద్ మాట్లాడుతూ మన హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు ప్రజలు మంజీరా హాస్పిటల్ యొక్క సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

### రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్



కర్నూలు, అక్టోబర్ 08 (శ్రీచక్ర): జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎంపిటిసి శంకర్ రెడ్డిని పరామర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక,



ఎమ్మిగనూర్, అక్టోబర్, 8( శ్రీ చక్ర):-గోనెగండ్ల మండల పరిధిలోని పెద్ద మర్రీవీడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ శంకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు అన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్ట శివనీలకంఠ, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. వారికి మన ధైర్యాన్ని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మురారిరెడ్డి,గోనెగండ్ల మండల అధ్యక్షులు కేవీ.కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందేనవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా,అల్లా బకాష్, పుట్టపాశం గంగాధర్, అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి,పెద్ద మర్రి వీడు నాయకులు నరసన్న ఆచారి, గోనెగండ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ్,గ్రామ అధ్యక్షులు కిష్టన్న గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్ర,వెంకన్న గౌడ్, గజేంద్ర గౌడ్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి

### ఏర్పాట్లను డ్రోన్ కెమెరా, రూట్ మ్యాప్ తో పరిశీలన అడిషనల్ డిజి , ఐజి, డిఐజిలు, ఎస్పీలు





కర్నూలు, అక్టోబర్ 8 (శ్రీచక్ర): ఈ నెల 16వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయా పోలీసు అధికారులకు సూచించారు. ఈ సంధర్బంగా బుధవారం మోదీ పర్యటన ఏర్పాట్ల పై కర్నూలు , ఓర్వకల్లు ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఏరో వన్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి మొదటగా గూగుల్ రూట్ మ్యాప్ ను పరిశీలించారు. రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ , తదితర ప్రదేశాల గురించి పర్యటన వివరాలను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు , హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్షన్స్ ల తదితర విషయాల గురించి అడిషనల్ డిజి, ఐజి, డిఐజిలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివరించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డిజి ఆదేశించారు.అడిషనల్ డిజి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుండి ఆ పై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. పూర్తి భాద్యత వహించాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో పర్యటించారు. భద్రత ఏర్పాట్ల ను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. ఈ సమావేశంలో ఐజి శ్రీకాంత్ , డిఐజిలు కోయప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి , ఎస్పీలు విక్రాంత్ పాటిల్ , షెల్కే నచికేత్ విశ్వనాథ్, కృష్ణకాంత్ , మణికంఠ చందవోలు , దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికాపాటిల్, ట్రైనీ ఐపియస్ లు, అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, అక్టోబర్ 08 (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 11 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ఆ ప్రదేశాలను పరిశీలిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, బహిరంగ సభకు వచ్చేందుకు వీలుగా కనెక్టివిటీ రోడ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...మెయిన్ వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్, అవసరం ఉన్న తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో చర్చించారు. 11 పార్కింగ్ ప్రాంతాల్లో 2 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సును ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ క్యాంప్ లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. బహిరంగ సభ ప్రదేశంలో విఐపి ల కొరకు 10 పడకల హాస్పిటల్, ప్రజల కొరకు 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు.. హెలిప్యాడ్ మరియు ఓర్వకల్లు పిహెచ్సి ల వద్ద స్పెషలిస్ట్ డాక్టర్స్, ఎమర్జెన్సీ మెడికల్ టీమ్, మందులు, స్ట్రెచర్, వీల్ చైర్, అవసరమైన మెడికల్ పరికరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదని తప్పవని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఏర్పాట్లపై సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ తో చర్చించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఓ భాస్కర్, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వై.ఎస్ జగన్ ను కలిసిన వైసిపి నాయకులు





పెద్దకడబూరు,అక్టోబర్ 8, ( శ్రీ చక్ర) : మాజీ సీఎం, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఆర్.పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి లు బుధవారం విజయవాడ కేంద్ర పార్టీకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా వైయస్సార్సిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో హాజరైన వైసీపీ నాయకులు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బోకె అందజేసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో రావడం ఖాయమన్నారు. ప్రధానంగా మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగరెడ్డికి రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం అందిస్తామని, తప్పకుండా మంత్రి పదవి కల్పించాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని వారు కోరారు. అందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించి తప్పకుండా వై.బాలనాగరెడ్డికి విజయం సాధిస్తే మంత్రి పదవి అవకాశం ఇస్తామని సీఎం పేర్కొన్నట్లు వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు ఆర్. పురుషోత్తం రెడ్డి గారి నెంబర్ను నోట్ చేసుకొని, గ్రామ నాయకులకు,కార్యకర్తలకు సమస్యలపై పోరాడాలని విన్నవించినట్లు ఆయనకు మాజీ సీఎం జగన్ పేర్కొన్నట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి నాయకులకు,కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రతి నాయకుడికి,కార్యకర్తకు న్యాయం చేకూరుస్తామని మాజీ సీఎం జగన్ పేర్కొన్నట్లు పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురాముడు, సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్ ఆచారి,పూజారి ఈరన్న, ఎంపీటీసీ బ్రహ్మయ్య చారి, కార్యకర్తలు వెంకటేష్,అరులప్ప, ముక్కరన్న తదితరులు పాల్గొన్నారు.

### కోటలో రహదారుల మరమ్మత్తులకై ఈ.ఎన్.సీ రామచంద్ర రావు కి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి వినతి...,త్వరలోనే ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో రహదారుల పనులు ప్రారంభిస్తాం....,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వెల్లడి....,

కోట అక్టోబర్ 8 (శ్రీ చక్ర):కోట మండలం కోట పంచాయతీ పరిధిలో మధ్యలో ఆగిపోయిన ఆర్.అండ్.బీ రహదారుల మరమ్మత్తుల పనులను త్వరగా పూర్తి చేయాలని బుధవారం విజయవాడలో ఆర్.అండ్.బీ ఇంజనీరింగ్ చీఫ్ ఈ.ఎన్.సీ రామచంద్ర రావు కు టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోటలోని దళితవాడ నుండి సుబ్రహ్మణ్యం రెడ్డి ఇంటి వరకు,దాదరాయిగుంట నుండి ఆర్.ఆర్.టీ థియేటర్ వరకు, దాదరాయిగుంట నుండి ఇండియన్ పెట్రోల్ బంకు వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు, వాహన చోదకులు, ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,రానున్న వర్షాకాలం దృష్ట్యా త్వరగా రహదారుల మరమ్మతులు పనులు ప్రారంభించి, వేగవంతం చేయాలని ఈ.ఎన్.సీ రామచంద్ర రావు కి వినతి పత్రం ద్వారా సమస్యను వివరించామని తెలిపారు. వెంటనే స్పందించిన ఈ.ఎన్.సీ రామచంద్ర రావు సంబంధిత ఆర్.అండ్.బి అధికారులతో కోటలోని రోడ్లకు నిధులు మంజూరయ్యాయని కాంట్రాక్టర్ తో సంప్రదించి వెంటనే రోడ్ల మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ సహకారంతో కోటలోని రోడ్ల మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు



## రాయరభీమ రెసిడెన్సీ వసతి గృహాన్ని ప్రారంభించిన వై. ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం , అక్టోబర్ 8, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర నూతనంగా నిర్మించిన రాయరభీమ రెసిడెన్సీ వసతి గృహాన్ని ప్రారంభోత్స వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి , వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యనారాయణ స్వామి పూజలు చేశారు. అనంతరం వై. ప్రదీప్ రెడ్డి కి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. అంతకు ముందు ఆయనకు పులికుక్క రాఘవేంద్ర వై. ప్రదీప్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం వేగన్ని అధికారులు అందిపుచ్చుకోవాలి

### గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### సమస్యల పరిష్కారం కొఅకు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం ప్రత్యేక ధ్రుష్టి

వరదయ్యపాలెం,అక్టోబర్ 08(శ్రీచక్ర):సీఎం, డిప్యూటీ సీఎంల వేగం, విజన్ను అధికారులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే కోనేటి అదిమూలం సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవ్వాలంటే అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే అదిమూలం తెలిపారు. అభివృద్ధి దిశగా అధికారులు ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్ రెడ్డి,ఎంపీడీఓ అధికార సిబ్బంది,ఇంచార్జి ఈఓపిఆర్డి బసి రెడ్డి, పంచాయతీ సిబ్బంది,బీజేపీ ఢిల్లీ ప్రకాష్,జనసేన తడ శ్రీను,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# యాచారంలో బీఆర్ఎస్ నిరసన

రంగారెడ్డి అక్టోబరు 8, (న్యూస్ పల్స్)రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలవైందని ప్రజలకు వివరిస్తూ మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన అన్నారు.స్వంత ప్రయోజనాల కోసమే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ 7కిలోమీటర్లు పెంచారని తెలిపారు.త్రీబుల్ఆర్ కు ఇచ్చిన కొత్త డిపిఆర్ ను రద్దు చేసి పాత అలైన్మెంట్ ప్రకారం అమలుచేయాలని అన్నారు.ఎన్నికల ముందు ఫార్మాసిటీ ని రద్దు చేస్తామనే మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు.

# ఓయూలో మాల విద్యార్థుల నిరసన

హైదరాబాద్ అక్టోబరు 8, (న్యూస్ పల్స్)జూబ్లీహిల్స్ లో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ పై అదే పార్టీ కి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాల సంఘాల నాయకులతో, మాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు గాని, ఎమ్మెల్యేలు కానీ ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా పాలన కొనసాగిస్తూ ఒక మంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి భాష మాట్లాడితే రేపు తెలంగాణ సమాజం మీ గురించి ఏ విధంగా అర్థం చేసుకుంటుంది. మీ భాషను మార్చుకోవాలి అన్నారు. బేషరతుగా పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన పత్రికా సమావేశంలో మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ అయిపోయింది అని మాట్లాడటం చాలా బాధాకరం. ఈ వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మందాకృష్ణకు నచ్చింది తప్పా మిగతా 58 కులాలు విద్యా, ఉద్యోగ రంగాలలో నష్టపోతున్నారని మండిపడ్డారు.

# ఏటీసీ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

వికారాబాద్ జిల్లా అక్టోబరు 8, (న్యూస్ వల్స్) ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు.

# చిన్నతనంలోనే పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి



మోటకొండూర్, అక్టోబర్ 08 : చేతులను శుభ్రంగా కడుక్కోవడం అనేది చిన్న అలవాటు అయినా, ఆరోగ్య పరిరక్షణలో అత్యంత ముఖ్యమైనదని, పిల్లలకు చిన్న వయసులోనే పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు అంగన్వాడీ కేంద్రాలు 1, 2, 3లలో పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా బుధవారం హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ మహా ద్వారా గ్రామీణ స్థాయిలో పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన పెంచడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిద్దమ్మ, భాగ్యలక్ష్మి, వసంత పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్ పుష్పలత

కట్టంగూర్, అక్టోబర్ 08 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ తాసీల్దార్ పుష్పలత అన్నారు. బుధవారం కట్టంగూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి. కో ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్రకుమార్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, సెంటర్ ఇన్చార్జి కానుగు సైదమ్మ, సిబ్బంది చెరుకు చంద్రయ్య, సైదులు, యాదగిరి, సరోజ, రైతులు పాల్గొన్నారు.



# బాణాసంచా పేలుళ్లు మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

**అమరావతి నుంచి నేరుగా రాయవరం చేరుకున్న మంత్రి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు. బాణాసంచాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**





రామచంద్రపురం , అక్టోబర్ 8 (శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెంలో బుధవారం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఎస్ఐపిబి సమావేశానికి హాజరైన మంత్రి ఈ విచారకర సంఘటన విషయం తెలియగానే హుటాహుటిన బయలుదేరి రాయవరం చేరుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తొలుత ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ తో చరవాణి ద్వారా మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ బాణాసంచా పేలుడు సంఘటనలో ఏరుగురు మరణించడం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బాణాసంచా తయారీ కర్మాగారాలు కనీస ప్రమాణాలు పాటించాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంఘటనపై విచారణ జరిపించి అధికారుల నిర్లక్ష్యం ఉంటే తగు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రినాయకులు సుభాష్ వెంట రామచంద్రపురం ఆర్డీవో అఖిల, డి.ఎస్.పి రఘువీర్, అగ్నిమాపక సిబ్బంది, కూటమి పార్టీ ఉండవిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసే పనిలో రేవంత్ రెడ్డి : ఏనుగుల రాకేశ్ రెడ్డి




కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 08 : కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే పనిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడని, టీడీపీలో డబ్బు సంచులతో దొరికి ఆ పార్టీని బొందపెట్టాడని, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీని రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేసేలా పాలన సాగిస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గతంలో తీసుకువచ్చిన 108, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు మంగళం పాడుతూ ఆ పార్టీని నాశనం చేసే విధంగా రేవంత్ నిర్ణయాలు తీసుకుంటున్నాడని, దీనిపై అసలు కాంగ్రెస్ నాయకులు నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన ఆరోగ్య శ్రీ పథకానికి నిధులు కేటాయించకుండా, ఆస్పత్రులకు బిల్లులు చెల్లించడం లేదని, 108 అంబులెన్స్ లకు డీజిల్ లేక మూలకు పడ్డట్లు తెలిపారు. పేద విద్యార్థులు గొప్ప గొప్ప చదువులు చదువుకోవాలని ఆనాటి సీఎం వైఎస్ఆర్ తెచ్చిన ఫీ రీయింబర్స్‌మెంట్ పథకంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫలితంగా కళాశాల యాజమాన్యాలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. గత మార్చిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని, మార్చి తర్వాత ప్రతీ నెలా చెల్లిస్తామని కళాశాలల యాజమాన్యాలకు హామీ ఇచ్చిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, ఫలితంగా వారు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లు కమీషన్లు చెల్లించలేమని ఏకంగా సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి ఛాంబర్ ముందే ధర్నా చేయడమంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కమీషన్ల దందా ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. అందుకే భట్టి విక్రమార్క పేరు వాయిదాల మంత్రి, వాటాల మంత్రి అని, కమీషన్లు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని కాంట్రాక్టర్లు బహిరంగంగా చెప్పడం సిగ్గుచేటన్నారు. దళిత, ఆదివాసీ, గిరిజన విద్యార్థుల కోసం తీసుకువచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(బాస్) కు గత 22 నెలలుగా నిధులు కేటాయించక పోవడంతో విద్యార్థులు పలక, బలపం పట్టుకుని రోడ్డెక్కారని, ఇది ముమ్మాటికి వారికి విద్యను దూరం చేయడమేనన్నారు. స్కూల్‌కు రూ.180 కోట్ల బకాయిలు చెల్లించడానికి చేతులు రావడం లేదు కానీ, సీఎం ఢిల్లీ వెళ్లడానికి, మంత్రులు హెలికాప్టర్లలో తిరగడానికి, అందాల పోటీలు నిర్వహించడానికి వందల కోట్ల రూపాయలను నీళ్లలాగా ఖర్చు చేస్తున్నారని, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడానికి వెనుకాడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ పాలనలో గురుకులాలకు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఏ లోటు రానీయకుండా విద్యార్థుల భవిష్యత్‌కు బంగారుబాటలు వేస్తే నేడు రేవంత్ రెడ్డి వారిని రోడ్డుపాలు చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడని దుయ్యబట్టారు. గురుకులాల్లో విద్యార్థుల మరణ మృదంగంతో తల్లిదండ్రులు బాధపడుతుంటే, మరో వైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు మంగళం పాడుతూ కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ కాంగ్రెస్ నాయకులు తమ జేబులను నింపుకునే పనిలో పడ్డారని విమర్శించారు. యూనివర్సిటీ నిర్వాహకులే పరీక్షలను వాయిదా వేశారంటే ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. చిన్న వాళ్ల నుంచి ముసలివాళ్ల వరకు ప్రతీ ఒక్కరూ సమస్యల పరిష్కారం కోసం ఏదోచోట ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో యూత్ డిక్లరేషన్ అంటూ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుందని, ఎలాగైనా అధికారంలోకి రావాలని అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని ఆ హామీలన్నింటినీ అమలు చేసేదాకా వెంటపడుతూనే ఉంటామని, అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ప్రతీకార, పైశాచిక పాలన చేస్తున్న సీఎం రేవంత్‌ను చూస్తుంటే తానే కాంగ్రెస్ పార్టీలో తొలి, ఆఖరు ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నారేమోనని, అందుకే కాంగ్రెస్ పార్టీని వంద అడుగుల లోతులో బొందపెట్టే పనులకు ఆయన శ్రీకారం చుట్టారన్నారు. సీఎం వచ్చే ఎన్నికల మరించి ఆలోచిస్తున్నారని, వచ్చే జనరేషన్ కోసం ఆలోచన చేయడం లేదని అందుకే విద్యాశాఖ మంత్రిగా తాను ప్రసంగాలకే తప్పా క్షేత్రస్థాయిలో విద్యాశాఖపై దృష్టి సారించడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. 108, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులు మంజూరు చేసి పట్టాలెక్కించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ తొగరు రాజశేఖర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, నాయకులు జయరాం, మునీర్, రిజ్వాన్, భూపతి శ్రీనివాస్, పూల రవీందర్ పాల్గొన్నారు.

# సైన్యమే లక్ష్యంగా మిలిటెంట్ల దాడి.. 11 మంది మృతి

దాయాది పాకిస్థాన్ లో సైన్యమే లక్ష్యంగా మరోసారి దాడి జరిగింది. ఈ దాడిలో 11 మంది పాక్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతిగా పాక్ ఆర్మీ చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో 19 మంది ఉగ్రవాదులు హతమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.పాక్ సైనిక కాన్వాయ్‌పై మిలిటెంట్లు బాంబు దాడికి పాల్పడ్డారు. పక్కా ప్రణాళికతో చేసిన ఈ దాడిలో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా మొత్తం 11 మంది పాక్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి అఫ్గాన్-పాక్ సరిహద్దు నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ బాధ్యత వహించినట్లు సమాచారం. దీంతో రంగంలోకి దిగిన పాక్ సైన్యం.. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో గల ఒరాక్‌జాయ్ జిల్లాలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో 19 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు స్థానిక మీడియా నివేదించింది.




# వరి కోతలు ప్రారంభం కావడంతో ముందస్తు చర్యలు : ఐకేపీ ఏపీఎం గౌరీ శంకర్

చిలిపిచెడ్, అక్టోబర్ 8 : వాన కాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు ధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరి కోతలు ప్రారంభం కావడంతో జాగ్రత్తగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు మండల ఐకేపీ ఏపీఎం గౌరీ శంకర్ పేర్కొన్నారు. బుధవారం చిలిపిచెడ్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7 ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాలిచే ప్రారంభించడం జరిగిందన్నారు.చిలిపిచెడ్ మండలంలోని శిలాంపల్లి, జగ్గంపేట, గంగారం, సామ్లు తాండ, రాందాస్ గూడా, చండూరు, చిట్కుల్ లో కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు సాఫీగా కొనసాగుతాయని తెలిపారు. ఈ వానకాలం సీజన్‌లో ఏ గ్రేడ్ రకానికి రూ.2389, బి గ్రేడ్ రకానికి రూ.2369, సన్న రకానికి బోనస్ రూ.500 చెల్లిస్తారని తెలిపారు.రైతులు ముఖ్యంగా ధాన్యమును తూకం వేసిన తర్వాత సెంటర్ ఇన్చార్జికి తమ పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ వెంకటలక్ష్మి, సీఏ మాధవి అధ్యక్షురాలు రమాదేవి పాల్గొన్నారు.



# సొంతలో బతుకే సో బెటర్




## కమలం దారి అదేనా

హైదరాబాద్, అక్టోబరు 8, తెలంగాణ బీజేపీ ఒక విషయంలో మాత్రం స్పష్టంగా ఉంది. ఏ ఎన్నిక జరిగినా ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుంది. మిగిలిన పార్టీల నేతలను తమలో కలుపుకుని మరింత బలోపేతమై తెలంగాణ రాష్ట్రాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. సొంతంగా తెలంగాణలో ఎదగడమే దాని అసలు లక్ష్యంగా కనిపిస్తుంది. రాష్ట్ర నాయకులు మాత్రమే కాదు.. కేంద్ర నాయకత్వం కూడా ఈ విషయంలో ఒకే మాట.. ఒకే తీరు. తమకు ఎవరితోనూ పొత్తు అవసరం లేదన్న అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేస్తున్నారంటే బీజేపీ లో అంత కాన్ఫిడెన్స్ ఎందుకు పెరిగిందన్న దానిపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ఒంటరి పోరు చేయాలని నిర్ణయించింది. . 2014కు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేవి. అప్పుడు పార్టీ అధ్యక్ష పదవిలో ఎవరున్నప్పటికీ రెండు చోట్ల పెద్దగా పార్టీకి ఎదుగుదల కనిపించలేదు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రం ఆంధ్రప్రదేశ్ లో తన బలాన్ని ఏ మాత్రం పెంచుకోలేకపోయింది. అయితే అక్కడ కూటమిని కట్టింది. తెలుగుదేశం పార్టీ, జనసేనతో కలసి అధికారంలోకి రాగలిగింది. అవసరమైన స్థానాలను పొందగలిగింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఎన్నికలోనూ టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి. 2019 ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఓటమిని చవిచూశాయి. బీజేపీకి అయితే ఒక్క శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలసి సూపర్ విక్టరీని సాధించాయి. దసరా షాపింగ్ గ్రెడ్రీ అయిపోంఢి దొరా సొంతంగా గ్రాఫ్ పెంచుకునేలా... ఇక తెలంగాణలోకి వచ్చేసరికి బీజేపీ గ్రాఫ్ సొంతంగా పెంచుకుంటూ పోతుంది. 2014 ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ 2018 శాసనసభ ఎన్నికల్లో మాత్రం కేవలం ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ ఎనిమిది పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి మరింత గ్రాఫ్ ను మెరుగుపర్చుకుంది. అందుకే ఏపీలో కూటమి ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం తెలుగుదేశం పార్టీ, జనసేనలతో పొత్తు ఉండబోదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆ రెండు పార్టీలు సీమాంధ్రకు చెందిన పార్టీలుగా గుర్తింపు పొందడంతో దూరం పెట్టారన్నది వాస్తవం. వచ్చే నెలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలోనూ బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవన్నది పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో టీడీపీతో పాటు సినిమా వాళ్ళ ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ రెండు పార్టీలతో పొత్తుకు కమలనాధులు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఒక్కసారి పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా ఆంధ్ర సెంటిమెంట్ ను ప్రత్యర్థులు పైకి ఎగదోసే అవకాశముందని భావించి పొత్తు లేదని ముందుగానే నేతలు కుండబద్దలు కొట్టేస్తు?న్నారు. కూటమి అంత వరకే ఉంటుందని, బార్డర్ దాటి ఇటు వైపు మాత్రం రాదని తెలంగాణ బీజేపీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఒంటరిపోరాటమేనని స్పష్టం చేస్తున్నారు.

# సమ్మక్క, సారలమ్మ వర్శిటీ పనులు ప్రారంభం

వరంగల్ అక్టోబరు 8, ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద ప్రతిష్టాత్మక సమ్మక్క సారలమ్మ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన ముఖ్య ఘట్టం జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. ఈ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడతాయని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రతిభను పెంచుకునేందుకు ఇదొక బలమైన వేదిక అవుతుందని ఆమె అన్నారు. రూ. 24 కోట్ల వ్యయంతో 8.4 కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి. నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుమంత్రి సీతక్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తుందని.. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఆధునిక గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, తరగతి గదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ములుగు జిల్లాకు ఈ విశ్వవిద్యాలయం ప్రత్యేక గౌరవాన్ని, విద్యా రంగంలో కొత్త మైలురాయిని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. ఈ నూతన విశ్వవిద్యాలయంలో 80 శాతం ప్రవేశ అవకాశాలు స్థానిక విద్యార్థులకే దక్కుతాయని స్పష్టం చేశారు. ఇది ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నాగేష్.. ఈ ప్రాంత గిరిజనుల విద్యాభివృద్ధి, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశ్వవిద్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. ఇది ఆర్థిక అభివృద్ధిలోనూ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లలో 3 వేల నుంచి 5 వేల మంది విద్యార్థులు ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం 42 మంది విద్యార్థులు కేంద్రీయ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొంది విద్యనభ్యసిస్తున్నారని, వారికి నైపుణ్యాభివృద్ధి కోసం టాస్క్ సెంటర్ ద్వారా శిక్షణ కూడా అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ లో రైల్వే మెగా డిపో

వరంగల్ అక్టోబరు 8, తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి.అంబ్రెల్లా వర్క్స్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుందని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణించవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ



రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉ ఒడటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు

# నల్గొండలో సై అంటున్న పార్టీలు

నల్గొండ, అక్టోబరు 8, ఎప్పుడు వస్తాయని వేచి చుసిన స్థానిక సంస్థల ఎన్నికలు రానే వచ్చాయి. రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేశారు. గ్రామాల్లో , పట్టణాల్లో ఎన్నికల సందడి మొదలైంది. గురువారం హైకోర్టు ఏం తీర్పు ఇవ్వబోతుందోందన్న ఆందోళన రాజకీయ నాయకుల్లో, ఆశావహుల్లో మొదలైంది. కొంతమందికి రిజర్వేషన్లు అనుకూలిస్తే మరి కొంతమందికి ఆశలుఅడియాశలయ్యాయి. దింతో రాజకీయ రణరంగం మొదలైంది. అధికార ప్రతిపక్ష పార్టీలకు దరఖాస్తుల విలువ మొదలైంది. ఒక ఎంపీటీసీ, జడ్పిటిసి పదవికి సుమారు పదిమంది ఆశావహులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలలో టికెట్ ఎవరికీ వస్తుందోఅని ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఎవరికివారు ప్రయత్నాలు, పైరవి లు మొదలుపెట్టారు. విడి,విడిగా గ్రామాలలో గుంపులు గుంపులుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కులాల వారిగా మతాల వారీగా పార్టీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం మొదలయ్యాయి. నేను పోటీలో ఉన్నానని సంకేతాలు ప్రజల్లోకి తీసుకు వెళు తున్నారు. ఆశాహహులు ఖర్చు చేయడం మొదలుపెట్టారు. నేనున్నానంటే నేనున్నానంటూ పోటీ పడుతూ చాప కింద నీరులగా ఇంటింటికి ప్రచారం మొదలుపెట్టారు.. దరఖాస్తులతో అధికార ప్రతిపక్ష పార్టీలకు ఒక తలనొప్పి లాగా మారింది. ఒకరికి టికెట్ ఇస్తే మిగతావారని ఎలా బుజ్జగించాలో తెలియని పరిస్థితి. బుజ్జగింపులకు ఒప్పుకుం టారా లేక వ్యతిరేకంగా పనిచేస్తారా తెలియని ఆందోళన మొదలైంది. కొంతమంది టికెట్ దక్కపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని సంకేతాలు ఇస్తున్నారు. ఏది ఏమైనా ఈ స్థానిక సంస్థల్లో ఏం జరగబోతుందో అని వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. స్థానిక సంస్థల ఎన్ని కల కోసం సర్పంచి, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారుయ్యాయి. నకిరేకల్అసెంబ్లీనియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు 12, సర్పంచి, ఎంపీటీసీ స్థానాలు 201 ఉన్నాయి. వీటిలో మొత్తం మహిళలకు 78 స్థానాలను రిజర్వు చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల్లో ఐదు, సర్పంచి, ఎంపీటీసీ స్థానాల్లో 73 మహిళలకు దక్కాయి. మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలు..

నకిరేకల్ మండలం 9స్థానాల్లో 4స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 2, బీసీ- 4, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 11 స్థానాల్లో04స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 3, బీసీ- 5, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 13 స్థానాల్లో 6స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బిసి- 6, జనరల్- 4 స్థానాలు ఉన్నాయి.

నార్కట్‌పల్లి మండలం 15 స్థానాల్లో07స్థానాలనుమహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 03,బీసీ-06, జనరల్- 06 స్థానాలు ఉన్నాయి.

చిట్యాల మండలం 12 స్థానాలకు 5స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి- 3, బిసి- 6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి.

రామన్నపేట మండలం 15 స్థానాలకు 3 మహిళా స్థానాలను రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బీసీ-6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి

సర్పంచి స్థానాల రిజర్వేషన్లు.

నకిరేకల్ మండలం 17స్థానాల్లో 8స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 4, బీసీ- 3, జనరల్- 10 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 16 స్థానాల్లో 7స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 4, బీసీ- 7 ,జనరల్- 5, స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 22 స్థానాల్లో 10 స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ-05, బిసి-09, జనరల్ 8 స్థానాలు ఉన్నాయి.

నార్కట్ పల్లి మండలం 29 స్థానాల్లో14స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 7, బీసీ-12, జనరల్- 10స్థానాలు ఉన్నాయి.


చిట్యాల మండలం 18 స్థానాలకు 08స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి-03, బిసి- 08, జనరల్ -07 స్థానాలు ఉన్నాయి.

# నల్లగొండ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. గర్భిణికి కడుపుకోత

నీలగిరి, అక్టోబర్ 08 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం గర్భిణికి కడుపుకోతను మిగిల్చింది. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన కడమంచి మహేశ్ భార్య రేణుక నిండు గర్భిణి. వైద్య పరీక్షల నిమిత్తం ఈ రోజు ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి వచ్చింది. ఆమెను పరీక్షించిన వైద్యులు కడుపులో బేబీ బాగుంది, వారం తర్వాత మళ్లీ రమ్మని చెప్పి పంపారు. వాళ్లు బయటకి వచ్చి టిఫిన్ తినగానే గర్భిణికి నొప్పులు రావడంతో మళ్లీ ఆస్పత్రికి వచ్చారు. డాక్టర్లు పరీక్షించి రెండు రోజుల క్రితమే కడుపులోని బేబి చనిపోయిందని తెలిపారు. అలాగే పాపను బయటకు తీయకుంటే తల్లి ప్రాణానికి సైతం హాని అని ఆపరేషన్ చేసి మృత శిశువును బయటకు తీశారు. ఇదే విషయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ, డిప్యూటీ సూపరింటెండెంట్ నగేశ్‌కు నమస్తే తెలంగాణ కాల్ చేయగా వారు స్పందించలేదు.





# సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



కారేపల్లి, అక్టోబర్ 08 : ఖమ్మం జిల్లా సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల ఏర్పాట్లు లైసెన్సుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీఐ ఎం. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలో 1, 2, 3 షాపులు జనరల్, 4వ షాపు ఎస్టీ, కామేపల్లి మండలంలో 3 దుకాణాలు ఎస్టీ, ఏన్కూరు మండలంలో మూడు దుకాణాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించినట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18వ తేదీ లోపు రూ.3 లక్షలు డిడి లేదా చలానాలు తీసి జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 23న లక్కీ డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన కీలకం : బీబీనగర్ ఎయిమ్స్? డైరెక్టర్

బీబీనగర్, అక్టోబర్ 08 : మానసిక ఆరోగ్యంపై అవగాహన కీలకమని బీబీనగర్ ఎయిమ్స్? డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంటా సింగ్ అన్నారు. బుధవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్?లో అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా రోగులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్? డైరెక్టర్ మాట్లాడుతూ.. మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నయినా సాధించగలుగుతాడన్నారు. కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం మరెంతో కీలకం అన్నారు. నేటి సమాజంలో చాలా మందికి మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండటం లేదని అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. నిద్రలేచిన మొదలు పడుకునే వరకు యంత్రంలా పని చేస్తున్నారని, దీంతో ఒత్తిడికి లోనై అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. మనిషి మానసిక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తే జీవితం అంత బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్?? నితిన్ అశోక్‌జాన్, మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, విద్యార్థు, డాక్టర్లు పాల్గొన్నారు.





# స్పోర్ట్స్ న్యూస్

## ఆ తెలుగు సినిమా నాకు బాగా నచ్చింది: కేఎల్ రాహుల్

ఇటీవల విడుదలైన చిత్రాల్లో సౌతిండియాకు చెందిన 'కాంతార చాప్టర్ 1'మూవీ తనకు బాగా నచ్చిందని టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తెలిపాడు. ఈ సినిమా తనకు పిచ్చెక్కించిందని కొనియాడాడు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కాంతార మూవీ యూనిట్‌తో పాటు ఈ సినిమా హీరో కమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టిని ప్రశంసించాడు.'కాంతార చాప్టర్ 1 మూవీ చూశాను. మరోసారి రిషభ్ శెట్టి తన నటనతో మ్యాజిక్ చేశారు. ఆయన నటన నాకు పిచ్చెక్కించింది. మంగళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారు.'అని కేఎల్ రాహుల్ తన ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు. ఈ పోస్ట్‌పై కాంతార మూవీ టీమ్ స్పందించింది. కేఎల్ రాహుల్ పోస్ట్ చూశాక గర్వంగా ఉందని, తమ టీమ్‌కు ఇది విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. తమ సినిమా చూసి ప్రశంసించిన కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది.ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు విజయాన్ని అందించిన అనంతరం కేఎల్ రాహుల్ కాంతార స్టైల్‌లో సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్‌తో సర్కిల్ గీసి.. నేలపై కొట్టి.. ఇది నా అడ్డా అంటూ సంబరాలు చేసుకున్నాడు.అయితే తన హోమ్ గ్రౌండ్ అని చెప్పడానికి రాహుల్ ఇలా చేశాడని అంతా అనుకున్నారు. కానీ మ్యాచ్ అనంతరం కాంతార సినిమాలోని సీన్‌ను తన సంబరాల కోసం వాడుకున్నానని తెలిపాడు. చిన్నస్వామి స్టేడియంలో తాను క్రికెటర్‌గా పెరిగానని, ఈ మైదానంతో తనకున్న అనుబంధాన్ని తెలియజేయడానికే కాంతార స్టైల్‌ను ఎంచుకున్నానని రాహుల్ వివరణ ఇచ్చాడు.రాహుల్ కాంతార స్టైల్‌కు గట్టిగా బదులివ్వాలని కోహ్లీ భావించాడు. ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీని గెలిపించిన అనంతరం రాహుల్ తరహాలోనే సంబరాలు చేసుకోవాలనుకున్నాడు. కానీ అతను విజయం ముంగిట ఔటయ్యాడు. దాంతో కోహ్లీ కాంతార సంబరాలను అభిమానులు చూడలేకపోయారు. ఆ మ్యాచ్ అనంతరం తాను చేయాలనుకున్న సెలెబ్రేషన్స్ గురించి కోహ్లీ.. రాహుల్‌కు వివరించాడు. ఇందుకు సంబంధించిన వీడియో అప్పట్లో వైరల్‌గా మారింది.కాంతార సినిమా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం, కేవలం రూ. 14 కోట్ల బడ్జెట్‌తో రూ. 400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. రిషబ్ శెట్టి అద్భుతమైన నటన, దర్శకత్వం, సరికొత్త కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. 2023లో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బ్లాస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా సూపర్ హిట్ కావడంతో, అసలు ఈ సినిమాకు మూలం అయిన కథను మొదటి పార్ట్‌గా తెరకెక్కించారు.'కాంతార ఛాప్టర్ 1' పేరుతో పాన్ ఇండియా మూవీగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకొచ్చింది. కాంతార ఛాప్టర్ 1 కూడా అంచనాలకు మించి దూసుకెళ్తోంది. తెలుగులో ఇప్పటికే రూ. 70 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. ఓవరాల్‌గా ఇప్పటికే రూ. 400 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి.




## వైభవ్ సూర్యవంశీకి అన్యాయం: అంపైర్ నిర్ణయంపై దుమారం!

భారత అండర్-19 యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరుగుతున్న రెండో యూత్ టెస్ట్ మ్యాచ్‌లో అంపైర్ తీసుకున్న తప్పుడు నిర్ణయానికి బలయ్యాడు. తన బ్యాట్ కు బంతి తగలకుండానే అంపైర్ అతడిని ఔట్‌గా ప్రకటించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. బంతి తగలకుండానే అంపైర్ వేలు ఎత్తడం తీవ్రదుమారం చెలరేగింది.ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరుగుతున్న రెండో యూత్ టెస్టులో యువ భారత బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి వివాదాస్పదంగా ఔట్ ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది. కేవలం 14 ఏళ్ల వయసున్న ఈ ఆటగాడు తన బ్యాట్‌కు, బంతికి మధ్య చాలా దూరం ఉందని అంపైర్‌కు స్పష్టంగా చూపించాడు. ఆస్ట్రేలియా ఆటగాడు చార్లెస్ లాచ్‌మండ్ వేసిన బంతికి వైభవ్ సూర్యవంశీ 20 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. ఈ నిర్ణయంపై వైభవ్ సూర్యవంశీ ఆశ్చర్యానికి గురయ్యాడు. అతడి ముఖంలో ఆగ్రహం స్పష్టంగా కనిపించింది.ఈ సంఘటన భారత్, ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో చోటుచేసుకుంది. మొదటి యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 86 బంతుల్లోనే 113 పరుగులు చేసి భారత్ కు ఇన్నింగ్స్, 58 పరుగుల తేడాతో విజయం అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ రెండో టెస్టులో కూడా వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడుతూ 14 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 20 పరుగులు చేసి మంచి ఫామ్ లో ఉన్నాడు. కానీ లాచ్‌మండ్ బౌలింగ్ లో అంపైర్ అతడి ఔట్ చేయడంతో బంతి బ్యాట్ కు తగల్లేదని చూపించి వైభవ్ తన నిరసనను తెలియజేశాడు.వైభవ్ సూర్యవంశీ ఆస్ట్రేలియా గడ్డపై అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. యూత్ వన్డేల్లో వేగవంతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత, ఇప్పుడు యూత్ టెస్ట్‌లోనూ శతకం సాధించాడు.కేవలం 12 ఏళ్ల వయసులోనే ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. 13 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో అదరగొట్టాడు. పురుషుల టీ20లలో అతి తక్కువ వయసులో 35 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు.ఈ సంవత్సరమే ఇంగ్లాండ్‌పై యూత్ వన్డేలో వేగవంతమైన సెంచరీ రికార్డును నెలకొల్పాడు.ప్రస్తుతం అంపైర్ తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల వైభవ్ ఇన్నింగ్స్ ముగిసినప్పటికీ, ఆస్ట్రేలియాలో వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన యువ క్రికెట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## ఆ గెలుపు క్రెడిట్ గంభీర్‌ది కాదు: రోహిత్ శర్మ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలుపు క్రెడిట్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ది కాదని టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పరోక్షంగా వెల్లడించాడు. మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలిసి తాను నిర్మించిన జట్టుతోనే ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్ 2024 విజయాలు సాధ్యమయ్యాయని స్పష్టం చేశాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమి అనంతరమే భిన్నంగా ప్రయత్నించాలని నిర్ణయించుకున్నామని హిట్ మ్యాన్ తెలిపాడు.టీ20, టెస్ట్ ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటనతో రోహిత్ శర్మ టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అయితే ఈ పర్యటనలో రోహిత్ కేవలం ఆటగాడిగా మాత్రమే కొనసాగనున్నాడు. వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన సెలెక్టర్లు.. శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేశారు.కెప్టెన్సీ మార్పు తర్వాత మౌనంగా ఉన్న రోహిత్ శర్మ తాజాగా జరిగిన అఇఅ క్రికెట్ అవార్డ్స్ కార్యక్రమానికి హాజరయ్యాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడుతానని స్పష్టం చేశాడు. కెప్టెన్సీ మార్పుపై స్పందించేందుకు మాత్రం నిరాకరించాడు. వన్డే ప్రపంచకప్ 2023 పరాజయం అనంతరం రాహుల్ ద్రవిడ్‌తో కలిసి జట్టులో కొత్త సంస్కృతిని తీసుకొచ్చానని తెలిపాడు.'భారత జట్టు అంటే నాకు చాలా ఇష్టం. ఈ జట్టుతో నేను సుదీర్ఘం కాలం ప్రయాణం చేశాను. భారత జట్టుతో నా ప్రయాణం ఒకటి రెండేళ్లు కాదు. చాలా ఏళ్లుగా జట్టుతో కలిసి ఆడాను. ఐసీసీ వన్డే ప్రపంచకప్ ట్రోఫీకి మేం చాలా సార్లు చేరువయ్యాం. కానీ చివరి నిమిషంలో అందుకోలేకపోయాం. అప్పుడే మేం ఇంకా భిన్నంగా చేయాలని, రాణించాలని నిర్ణయించుకున్నాం. ఇందుకు రెండు మార్గాలు ఉన్నాయని గ్రహించాం.టైటిల్ గెలవాలనే కసిని ఎప్పుడూ మదిలో ఉంచుకోవడం, ఒకరిద్దరూ కాకుండా జట్టులో ఉన్న ఆటగాళ్లంతా ఈ విషయాన్ని ఆచరణలో పెట్టాలనుకున్నాం. ఇందుకు ఆటగాళ్లంతా ఆమోదం తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగిన ఆటగాళ్లంతా మ్యాచ్‌లు ఎలా గెలవాలి? మనల్ని మనం ఎలా సవాల్ చేసుకోవాలి? ఏ మాత్రం సంతృప్తి పడకుండా, ఏ విషయాన్ని తేలికగా తీసుకోవద్దనే ఆలోచనతో ఆడారు. కెప్టెన్, కోచ్‌గా జట్టులో మేం తీసుకురావడానికి ప్రయత్నించిన లక్షణాలు ఇవే.వాటినే పదే పదే చేయడం ఒక మంచి పద్ధతి అవుతుందని మేం భావించాం. ఆ ప్రక్రియను అందరూ ఆస్వాదించారు. తొలి మ్యాచ్ గెలిచిన తర్వాత మేం ఆ విజయాన్ని పూర్తిగా మరిచి.. తదుపరి మ్యాచ్‌పై ఫోకస్ పెట్టడం ప్రారంభించాం. జట్టులోని గొప్ప విషయం ఇది. టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం నేను , రాహుల్ భాయ్ ప్రణాళికలు వేస్తున్నప్పుడు ఈ పద్ధతి మాకు సహాయపడింది. మేం ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాం. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో మేం గెలవకపోయినా.. ఒక జట్టుగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాం. అందరూ మా ఆలోచనను ఆచరించారు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోగా.. గౌతమ్ గంభీర్ అతని వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొన్న టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మాత్రం విజేతగా నిలిచింది. కోహ్లీ, రోహిత్ తప్పుకున్నా వరుస విజయాలతో దుమ్మురేపుతోంది. ఈ విజయాల క్రెడిట్ గంభీర్‌దేనని అంతా అనుకుంటున్నారు. కానీ రోహిత్ మాత్రం తమ కష్టం వల్లే జట్టు ఈ స్థాయికి చేరిందని పరోక్షంగా స్పష్టం చేశాడు.

## ప్యాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌కు ఐపీఎల్ టీమ్ రూ. 58 కోట్ల ఆఫర్!



ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్స్ ప్యాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌కు ఓ ఐపీఎల్ టీమ్ భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా జట్టును వదిలి తమ ఫ్రాంచైజీ తరఫున గ్లోబల్ టీ20 టోర్నీల్లో ఆడితే ఏడాదికి రూ. 58.2 కోట్ల చొప్పున ఇస్తామని తెలిపినట్లు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ ఆఫర్‌ను కమిన్స్, ట్రావిస్ హెడ్ తిరస్కరించినట్లు తెలుస్తోంది.ఆస్ట్రేలియా జట్టు తరఫున ఈ ఇద్దరు ఆటగాళ్లు ఏడాదికి రూ.8.74 కోట్ల చొప్పున వార్షిక వేతనం అందుకుంటున్నారు. ఈ వేతనానికి 7 రెట్లు ఐపీఎల్ ఫ్రాంచైజీ ఆఫర్ చేయడం గమనార్హం. ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రపంచవ్యాప్తంగా జరిగే టీ20 లీగ్స్‌లో భాగమైన విషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా జరిగే ఐఎల్‌టీ20, సౌతాఫ్రికా వేదికగా జరిగే ాం20, ఇంగ్లండ్ వేదికగా జరిగే ది హండ్రెడ్ లీగ్స్‌లోనూ ఐపీఎల్ ఫ్రాంచైజీలు భాగమయ్యాయిఇక ప్యాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్..ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ప్యాట్ కమిన్స్ ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్‌గా కొనసాగుతుండగా.. ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా ఆడుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీనే ఈ ఇద్దరి ఆటగాళ్లకు భారీ ఆఫర్ ఇచ్చి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రస్తుతం ప్యాట్ కమిన్స్ వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయం కారణంగానే అతను భారత్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికవ్వలేదు. గ్లేన్ మ్యాక్స్‌వెల్ కూడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. మిచెల్ మార్ష్.. ఆసీస్ జట్టును నడిపించనున్నాడు. అక్టోబర్ 19 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది.భారత్‌తో ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిఛెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

## 20 కేజీలు తగ్గిన రోహిత్ శర్మ.. డైట్ సీక్రెట్ ఇదే!





టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కళ్లు చెదిరే రీతిలో బరువు తగ్గాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే బరువు తగ్గడంపై దృష్టి సారించిన రోహిత్ శర్మ.. సుమారు 20 కేజీల బరువు తగ్గాడు. దాంతో బొద్దుగా కనిపించే రోహిత్ శర్మ.. కరెంట్ తీగలా సన్నగా మారిపోయాడు. ఫిట్‌నెస్ ఫ్రీక్ విరాట్ కోహ్లీని తలపిస్తున్నాడు.అయితే బరువు తగ్గేందుకు రోహిత్ శర్మ అందరిలా కడుపు మాడ్చుకోలేదు. హాయిగా రోజుకి 7 పూటలు తింటూ బరువు తగ్గాడు. జంక్‌ఫుడ్‌ను పూర్తిగా మానేసిన రోహిత్.. ఫ్రైడ్ ఫుడ్, కార్బ్స్‌ను బాగా తగ్గించాడు. ముఖ్యంగా అధిక కాలరీలు ఉండే బిర్యానీ, ఫ్రైడ్ స్నాక్స్, బటర్ చికెన్‌తో పాటు తనకు ఎంతో ఇష్టమైన వడాపావ్‌ను పూర్తిగా పక్కనపెట్టాడు. బ్యాలెన్స్‌డ్ ఫుడ్‌తో పాటు వర్కౌట్స్ చేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. దాదాపు 95 కేజీల నుంచి 75 కిలోలకు తగ్గాడు.అందుకే రోహిత్ శర్మ కెప్టెన్సీపై వేటు: అజిత్ అగార్కర్అందుకే రోహిత్ శర్మ కెప్టెన్సీపై వేటు: అజిత్ అగార్కర్1. ఉదయం లేవగానే(7 గంటల సమయంలో) రోహిత్ 6 నానబెట్టిన బాదం పప్పులు, మొలకెత్తిన సలాడ్, తాజా జ్యూస్‌ను తీసుకున్నాడు. ఇవి యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్, ప్రోటీన్‌లు అందించి జీవక్రియ, శక్తి స్థాయిలను పెంచుతాయి.2. ఉదయం 9.30 గంటల సమయంలో తాజా పండ్లతో కూడిన ఓట్‌మీల్, ఓ గ్లాస్ పాలును బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకున్నాడు. ఇవి శరీరానికి కావాల్సిన కాంప్లెక్స్ కార్బ్స్‌తో కాల్షియాన్ని అందిస్తాయి. అంతేకాకుండా అధిక కాలరీలను మించకుండా చేస్తాయి.3. ఉదయం 11.30 గంటల సమయంలో పెరుగు, చిల్లా, కొబ్బరి నీళ్లు, సమతుల్యమైన ప్రొబయోటిక్స్, ప్రోటీన్‌ను తీసుకునేవాడు. ఇవి జీర్ణక్రియను మెరుగు పర్చుకోవడంతో పాటు వర్కౌట్స్ చేయడానికి గల శక్తిని ఇచ్చేవి.4. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో వెజిటేబుల్ కర్రీ, పప్పు, అన్నం, సలాడ్‌తో కూడిన ఆహారాన్ని మధ్యాహ్న భోజనంగా తీసుకునేవాడు. ఇందులో ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ ఉండేలా చూసుకునేవాడు. ఇది అతనికి అధిక ఫ్యాట్ లేకుండా శక్తినిచ్చేది.5. సాయంత్రం 4.30 గంటల సమయంలో డ్రైఫ్రూట్స్‌తో కూడిన ఫ్రూట్ స్మూతీని తీసుకునేవాడు. ఈ ఆహారం సహజమైన షుగర్‌తో పాటు మంచి ఫ్యాట్స్ అందించేది. అంతేకాకుండా ఈవ్‌నింగ్ ట్రైనింగ్‌కు కావాల్సిన శక్తిని అందించేది.6. రాత్రి 7.30 గంటలకు తాజా కూరగాయలు, పులావ్, వెజిటేబుల్ సూప్, ప్రోటీన్‌తో డిన్నర్ పూర్తి చేసేవాడు. ఇది అతని మజిల్‌ను పునరుద్దరించడంతో పాటు కార్డియో సెషన్స్‌కు కావాల్సిన శక్తిని ఇచ్చేది.శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ.. రోహిత్ శర్మ మాస్టర్ ప్లాన్!శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ.. రోహిత్ శర్మ మాస్టర్ ప్లాన్!7. రాత్రి 9.30 గంటల సమయంలో పడుకునే కాసేపు ముందు ఒక గ్లాస్ పాలు తాగేవాడు. ఇది అతని మజిల్ రికవరీకి ఉపయోగపడటంతో పాటు రాత్రి పూట ఆకలి కాకుండా ఉండేలా చేసేది.

## మరో వివాదంలో పృథ్వీ షా.. సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడిని కొట్టబోయి..!

టీమిండియా వెటరన్ బ్యాటర్ పృథ్వీ షా మరో వివాదంలో చిక్కుకున్నాడు. ఔట్ చేశాడనే అసహనంలో ప్రత్యర్థి ఆటగాడిని బ్యాట్‌తో కొట్టబోయాడు. ప్రస్తుతం ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పటికే అనేక వివాదాలతో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో టీమిండియాకు దూరమైన పృథ్వీ షా.. ఇప్పుడు మరో సమస్యను తెచ్చిపెట్టుకున్నాడు.ప్రతిభకు లోటు లేకున్నా.. క్రమశిక్షణారాహిత్యంతో బంగారం లాంటి కెరీర్‌ను పృథ్వీ షా నాశనం చేసుకున్నాడు. 24 ఏళ్ల వయసులోనే పొట్ట, బట్ట తలతో అంకుల్‌లా మారి తీవ్ర ట్రోలింగ్‌కు గురయ్యాడు. తన సారథ్యంలో ఆడిన శుభ్‌మన్ గిల్ టీమిండియా కెప్టెన్‌గా ఎదిగితే పృథ్వీ షా మాత్రం దేశవాళీ క్రికెట్‌కే పరిమితమయ్యాడు. ఇటీవలే తన తప్పిదాలను అంగీకరించి కమ్ బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమైన పృథ్వీ షా.. రంజీ టీమ్ కూడా మారాడు. సుదీర్ఘకాలం ఆడిన ముంబై ఇండియన్స్‌కు వీడ్కోలు పలికి మహారాష్ట్ర తరఫున బరిలోకి దిగుతున్నాడు.రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ ప్రారంభానికి ముందు ముంబై, మహారాష్ట్ర మధ్య మంగళవారం ప్రారంభమైన 3 రోజుల వామప్ మ్యాచ్‌లో పృథ్వీ షా భారీ శతకంతో చెలరేగాడు. 181 పరుగులతో డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న పృథ్వీ షాను సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పృథ్వీ షా వికెట్‌ను ముషీర్ ఖాన్ వైల్డ్‌గా సెలెబ్రేట్ చేసుకున్నాడు. దాంతో ఆగ్రహానికి గురైన పృథ్వీ షా అతనిపైకి బ్యాట్ ఎత్తాడు. దాంతో అక్కడ చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకోగా అంపైర్లు జోక్యం చేసుకొని విడదీసారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.





# ఈ మొక్క ఆకులను తింటే చాలు రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి..! టైప్ 2 డయాబెటిస్ మాయం..!!




ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతాయని చెప్పబడుతుంది. ఈ మొక్క "ఇన్సులిన్ ప్లాంట్" అనే పేరు పొందడానికి కారణం, దాని ఆకులను తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయని ఆయుర్వేదం, పలు సంప్రదాయ వైద్య పద్ధతులు సూచిస్తున్నాయి. ఈ మొక్కలో యాంటీడయాబెటిక్ లక్షణాలు ఉంటాయని, అది రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని కొంత పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు తినడం వల్ల వచ్చే ప్రయోజనాలు: 1. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు ప్రీడయాబెటిస్, టైప్-2 మధుమేహం ఉన్న వ్యక్తులకు సహాయపడుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆకుల్లో నేచురల్ యాంటీ హైపర్ గ్లైసెమిక్ గుణాలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. "ఘఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. ఇన్సులిన్ యొక్క పనితీరు మెరుగుపరచడం: ఈ మొక్క ఆకులు పాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతాయని మరియు ఇది గ్లూకోజ్‌ను సక్రమంగా వాడుకోగలగడానికి సహకరిస్తుందని భావిస్తున్నారు. ఈ విధంగా, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. 3. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సహజ పరిష్కారం: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులను రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా మధుమేహం చికిత్సకు సహజ మార్గం అవుతుందని భావిస్తున్నారు. ఉదయాన్నే నేరుగా మొక్క ఆకును తింటే ఫలితాలు మంచి ఉంటాయని నమ్ముతారు. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో ఆయుర్వేద, నాటువైద్యంలో ప్రాచుర్యం: ఆయుర్వేదం మరియు ఇతర సంప్రదాయ వైద్య విధానాలలో ఇన్సులిన్ ప్లాంట్‌ను వైద్యపరమైన లక్షణాల కోసం ఉపయోగిస్తారు. ఇది మధుమేహం చికిత్సలో ఒక సహజ మార్గంగా నిలుస్తుంది. ఎలా ఉపయోగించాలి: ఇన్సులిన్ ప్లాంట్ ఆకులను ప్రతి రోజు ఒకటి లేదా రెండు తిన్నా సరిపోతుంది. కొంతమంది ఈ ఆకులను ఉడికించి లేదా ఇతర ఆహారాలుగా ఉపయోగిస్తారు. ఇన్సులిన్ ప్లాంట్ ఉపయోగానికి ముందు, వైద్యుల సలహా తీసుకోవడం అత్యవసరం. దీని వాడకం కొందరికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలిగించవచ్చు, కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవడం మంచిది. ఇన్సులిన్ ప్లాంట్ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహజ మార్గంగా ఉపయోగపడతాయి. కానీ, దీన్ని ఉపయోగించే ముందు వైద్య పరీక్షలు మరియు సలహా తప్పనిసరి.

# ఆరోగ్యానికి తాటి కల్లు మంచిదా.. ఈత కల్లు మంచిదా?

ఈత కల్లు మరియు తాటి కల్లు రెండు ప్రాచీనకాలం నుండి భారతదేశంలో ప్రత్యేకంగా వినియోగంలో ఉన్న పానీయాలు. వీటిని ప్రధానంగా దక్షిణ భారతదేశంలో తాగుతారు. ప్రతి కల్లు తనకంటూ ప్రత్యేక రుచి, ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటుంది. ఈ రెండు కల్లుల మధ్య ఏది మంచిదో అనేది వివిధ సందర్భాలలో మారవచ్చు, ఎందుకంటే అవి అనేక అంశాలపై ఆధారపడతాయి – ఆరోగ్య ప్రయోజనాలు, రుచి, మరియు ఉపయోగం. ఈత కల్లు ఈత కల్లు ఈత చెట్టు నుండి తీసుకోబడుతుంది. ఇది పసుపు లేదా తెల్లని రసంగా ఉండి, సహజంగా తీపిగా ఉంటుంది. దీనిని సేకరించాక, అది కాసేపటికి ఫెర్మెంట్ అవుతుంది, దీని వలన ఇది కొద్దిగా ఆల్కహాలిక్ పానీయంగా మారుతుంది. "ఘఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" ఈత కల్లు ఆరోగ్య ప్రయోజనాలు పోషకాలు: ఈత కల్లులో కాల్షియం, ఐరన్, మరియు పలు ఇతర ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది దేహానికి అవసరమైన ఖనిజాల్ని అందించడంలో సహాయపడుతుంది. శరీర శక్తి: ఈత కల్లు శరీరానికి తేలికపాటి శక్తిని అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది వేసవిలో తాగితే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థకు మేలు: ఈత కల్లులో సహజమైన ఎంజైములు, ప్రొబయోటిక్స్ ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థకు సహాయపడతాయి. క్రమం తప్పకుండా తగిన మోతాదులో తీసుకుంటే, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తీపి రుచి: ఫెర్మెంటేషన్ కాకముందు తీపి కలిగిన ఈత కల్లు, చక్కని రుచితో, సహజమైన పానీయంగా వినియోగంలో ఉంటుంది. హానికర అంశాలు ఫెర్మెంటేషన్ వల్ల ఆల్కహాల్: ఈత కల్లు ఎక్కువ కాలం నిల్వ చేస్తే, అది ఎక్కువగా ఫెర్మెంట్ అవుతుంది, దీని వల్ల ఆల్కహాల్ శాతం పెరుగుతుంది. దీని వల్ల అది మద్యం తరహాలో పనిచేస్తుంది. చిన్నపిల్లలకు అనుకూలం కాదు: ఆల్కహాలిక్ లక్షణాల కారణంగా, ఇది చిన్న పిల్లలకు సరైనది కాదు. వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో। ాానివతినిటతిజీ ఙవశ్రీబీణబీ తాటి కల్లు తాటి కల్లు తాటి చెట్టు నుండి సేకరించబడుతుంది. ఇది సరిగ్గా సేకరించినప్పుడు సహజంగా తీపిగా ఉండి, ఆరోగ్యకరమైన పానీయంగా ప్రసిద్ధి చెందింది. తాటి కల్లు, ఈత కల్లుతో పోలిస్తే రుచిలో కొంచెం భిన్నంగా ఉంటుంది. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" తాటి కల్లు ఆరోగ్య ప్రయోజనాలు పోషకాలు: తాటి కల్లు పోషక విలువలతో ప్రసిద్ధి చెందింది. ఇందులో విటమిన్ ః, విటమిన్ అ, ఐరన్, మరియు ప్రోటీన్లు ఉంటాయి. ఇది శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి చలువ: వేసవిలో తాటి కల్లు ఒక చల్లదనం ఇచ్చే పానీయంగా వినియోగించబడుతుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది. హైడ్రేషన్: తాటి కల్లు శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ, దాహం తీర్చడంలో సహాయపడుతుంది. హెల్త్ టానిక్: తాటి కల్లును కొంతమంది ఆరోగ్య టానిక్‌లా వాడుతారు, ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి శక్తిని ఇస్తుంది. హానికర అంశాలు ఫెర్మెంటేషన్ వల్ల మార్పులు: తాటి కల్లును కూడా సరిగ్గా నిల్వ చేయకపోతే అది ఆల్కహాలిక్ పానీయంగా మారుతుంది. దీని వల్ల ఎక్కువగా తీసుకుంటే ఆపార్థం కలిగే ప్రమాదం ఉంది. పవిత్రత: తాటి కల్లు చాలా సులభంగా ఫెర్మెంట్ అవుతుందనేందున, ఫ్రెష్‌గా తాగకపోతే, దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" ఈత కల్లు ఎబ తాటి కల్లు రుచి: ఈత కల్లు కొంచెం తీపిగా, మృదువుగా ఉంటుంది. తాటి కల్లు రుచి కొంచెం భిన్నంగా, తీపి కంటే ఎక్కువగా ప్రాకృతికమైన రుచితో ఉంటుంది. ఆరోగ్య ప్రయోజనాలు: తాటి కల్లు ఆరోగ్యపరంగా మరింత బలవంతమైనది, విటమిన్‌లు మరియు ప్రోటీన్‌లతో నిండుగా ఉంటుంది. ఈత కల్లు ఖనిజాలు మరియు శక్తి కోసం మరింత ప్రసిద్ధి. ఫెర్మెంటేషన్ లక్షణం: రెండు కల్లు కూడా నిల్వ చేసినప్పుడు ఆల్కహాలిక్‌గా మారుతాయి. తాటి కల్లు మరింత వేగంగా ఫెర్మెంట్ అవుతుంది. ఈత కల్లు మరియు తాటి కల్లు రెండింటిలోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, కానీ దానిని తగిన మోతాదులో మరియు సరైన సమయంలో తాగడం ముఖ్యం. తాటి కల్లు విటమిన్‌లు మరియు ప్రోటీన్‌లు అధికంగా ఉండడం వల్ల ఆరోగ్యపరంగా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది .





# శిలాజిత్‌తో మీ స్టామినా రెట్టింపు.. మగవారు తీసుకుంటే ?



శిలాజిత్‌అనేది పురుషుల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైన సహజ ఔషధం. హిమాలయాల్లోని రాళ్లలో నుండి నిష్క్రమించే ఈ సహజ పదార్థం శతాబ్దాలుగా ఆయుర్వేదంలో పురుషుల ఆరోగ్యం, శృంగార శక్తి, మరియు జీవకోశ శక్తిని పెంచడంలో ఉపయోగిస్తారు. శిలాజిత్ లో ముఖ్యంగా ఫుల్విక్ ఆమ్లం, ఖనిజాలు, మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి శరీర ఆరోగ్యం మరియు శృంగార శక్తిని మెరుగుపరుస్తాయి. 1. శృంగార శక్తి పెంపు శిలాజిత్ పురుషులలో శృంగార శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది సహజ వియాగ్రా గా పనిచేస్తుంది. శిలాజిత్ లో ఉన్న ఖనిజాలు మరియు ఇతర రసాయనాలు శరీరంలోని రక్త ప్రసరణను మెరుగుపరచి, అంగస్తంభన సమస్యలను తగ్గిస్తాయి. శిలాజిత్ వాడడం వల్ల నాడీ వ్యవస్థ బలపడుతుంది, తద్వారా శృంగార శక్తి సదృఢంగా ఉంటుంది. "ఘఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. వీర్యకణాల సంఖ్య, నాణ్యత పెంపు శిలాజిత్ వీర్యకణాల ఉత్పత్తిని, వీర్యం నాణ్యతను పెంచడంలో సహాయపడుతుంది. 2020 లో చేసిన పరిశోధనల్లో, శిలాజిత్ వాడిన పురుషులలో వీర్యకణాల సంఖ్య, శృంగార స్రావం నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని వెల్లడించారు. ఇది వీర్యకణాల చలనం కూడా పెంచుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, తద్వారా పురుషుల ఫెర్టిలిటీ మెరుగుపడుతుంది. 3. టెస్టోస్టిరోన్ స్థాయిలు పెంపు టెస్టోస్టిరోన్ అనేది పురుషుల్లో ముఖ్యమైన హార్మోన్, ఇది శృంగార శక్తి, శరీర కండరాలు, సమగ్ర శక్తి స్థాయిలకు కీలకంగా ఉంటుంది. శిలాజిత్ ను రోజువారీగా వాడడం వల్ల శరీరంలోని టెస్టోస్టిరోన్ స్థాయిలు పెరుగుతాయని పరిశోధనలు చూపుతున్నాయి. ఈ హార్మోన్ స్థాయిలు పెరగడం ద్వారా పురుషుల శృంగార శక్తి, ఫెర్టిలిటీ, మరియు దైహిక శక్తి బాగా మెరుగుపడతాయి. 4. మానసిక శక్తి మరియు ఒత్తిడి తగ్గింపు శిలాజిత్ ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. శిలాజిత్ లో యాంటీ ఆక్సిడెంట్లు , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు నరాల పనితీరును మెరుగుపరచి, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. ఇది మెదడు నాడీ వ్యవస్థను ప్రేరేపించి మెరుగైన ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తిని అందిస్తుంది. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" 5. శారీరక శక్తి , స్టామినా పెంపు శిలాజిత్ ను తీసుకోవడం వలన శారీరక శక్తి, స్టామినా గణనీయంగా పెరుగుతాయి. దీనిలోని ఫుల్విక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు శరీర కండరాలకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. దీని వాడకంతో మగవారు ఎక్కువ శారీరక శ్రమలు సులభంగా తట్టుకునే శక్తిని పొందుతారు. క్రీడాకారులు, బాడీబిల్డర్లు శిలాజిత్ ను తమ శక్తిని పెంచుకునేందుకు ఉపయోగిస్తారు. 6. వృద్ధాప్య లక్షణాలను తగ్గించడం శిలాజిత్ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను పెంచి వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. ఇది శరీర కణాల నష్టాన్ని అరికట్టి, శరీర కణాల పునరుత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫ్రీ రాడికల్స్ దాడిని తగ్గించడం వల్ల శిలాజిత్ వృద్ధాప్య సమస్యలను (జీణతినిణ తిబబబీవబ) తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా శరీరం మరియు చర్మం కాంతివంతంగా ఉంటాయి. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" 7. కండరాల పెంపు శిలాజిత్ లో ఉన్న ఖనిజాలు ఎముకల ఆరోగ్యాన్ని మరియు కండరాల బలాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది ఎముకలు, కండరాల విషయంలో వచ్చే వృద్ధాప్య సమస్యలను నివారిస్తుంది. బాడీబిల్డింగ్ లేదా శారీరక శ్రమలు చేసే పురుషులకు శిలాజిత్ బలమైన శరీర నిర్మాణాన్ని ఇవ్వడంలో సహాయపడుతుంది. 8. ఇమ్యూనిటీ పెంపు శిలాజిత్ శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, తద్వారా వ్యాధులను తట్టుకునే శక్తి పెరుగుతుంది. శిలాజిత్ లోని ఫుల్విక్ ఆమ్లం శరీరంలో హానికరమైన బ్యాక్టీరియాలను, వైరసులను దూరంగా ఉంచుతుంది, తద్వారా మగవారు ఇన్ఫెక్షన్లకు, వ్యాధులకు దూరంగా ఉంటారు. శిలాజిత్ అనేది పురుషుల ఆరోగ్యానికి శక్తివంతమైన సహజ ఔషధం. ఇది శృంగార శక్తి, స్టామినా, ఫెర్టిలిటీ, మరియు టెస్టోస్టిరోన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శిలాజిత్ వృద్ధాప్యాన్ని ఆలస్యం చేసి, మానసిక, శారీరక శక్తిని పెంచుతుంది.


# నల్లేరు కన్పిస్తే ఇంట్లో తెచ్చి పెట్టుకోండి.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మహా అద్భుతం.!



నల్లేరు తెలుగు ప్రాంతంలో సాధారణంగా కనిపించే ఓ ఔషధ మొక్క. దీనిని హిండి, ఆయుర్వేదంలో "ముళ్లకొంద" లేదా "నాగర్మోత" అని కూడా పిలుస్తారు. నల్లేరు యొక్క మూలాలను ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, ఉనాని వంటి వైద్య విధానాలలో శతాబ్దాల నుంచి ఉపయోగిస్తున్నారు. దీనిలోని ఔషధ గుణాలు అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తాయి. నల్లేరు మొక్క దాని రుచి, ద్రవ్యగుణాలు, ఔషధ ప్రయోజనాలు కారణంగా ఆరోగ్య పరిరక్షణలో ప్రముఖ స్థానంలో ఉంది. 1. జీర్ణ సమస్యలకు పరిష్కారం నల్లేరు జీర్ణ వ్యవస్థకు చాలా ప్రయోజనం చేస్తుంది. అజీర్ణం, వాంతులు, గ్యాస్, గణపటిప్పి వంటి సమస్యలకు ఈ మొక్క ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చు. నల్లేరు తిన్న తర్వాత శరీరంలో డీటాక్స్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పూర్వకాలంలో జీర్ణవ్యాధులు తక్కువ చేయడానికి దీని రసాన్ని తీసుకునేవారు. "ఘఆ: శ్రీవారి సేవ చేసే భాగ్యం – టీటీడీ తాజా నిర్ణయం..!!" 2. కఫ దోషాల నియంత్రణ ఆయుర్వేదంలో, నల్లేరు వాత, పిత్త, కఫ దోషాలను నియంత్రణలో ఉంచే శక్తి కలిగి ఉందని చెబుతారు. ఇది శరీరంలోని వాతాన్ని తగ్గించి, కఫాన్ని సరిచేస్తుంది. పిత్తానికి సంబంధించిన సమస్యలు ఉన్నప్పుడు కూడా ఈ ఔషధం ఉపయోగపడుతుంది. దీని పొడర్ లేదా రసాన్ని నీటిలో కలిపి తీసుకుంటే, ఈ మూడు దోషాలను సమతుల్యం చేయడంలో ఉపకారం చేస్తుంది. 3. జ్వరాలను తగ్గించడంలో సహాయం నల్లేరు జ్వరాలు తగ్గించడంలో సహాయపడే ఒక సహజ యాంటీ పైరేటిక్ గా పనిచేస్తుంది. దానిలోని చల్లని లక్షణాలు శరీర వేడిని తగ్గిస్తాయి. చిన్నపాటి ఫీవర్లు లేదా వాతావరణ మార్పుల వల్ల వచ్చిన జ్వరాలకు దీని డెకాక్షన్ (కషాయం) చేయడం ద్వారా తగ్గుముఖం పడుతుంది. నల్లేరు రసం లేదా కషాయాన్ని తాగడం వల్ల తక్కువ టైఫాయిడ్ వంటి లక్షణాలపై కూడా మెరుగైన ప్రభావం ఉంటుందని చెబుతారు. .. వయనాడ్ లో నామినేషన్ రోడ్ షో।నిర్జలీకరణ నివారణ నల్లేరు శరీరంలోని ద్రవాల సమతుల్యతను పెంచడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో లేదా అధిక వ్యాయామం తర్వాత ద్రవాలను కోల్పోతున్నప్పుడు దీని కషాయం తాగడం ద్వారా శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దాంతోపాటు శరీరంలోని విషపదార్థాలను బయటికి పంపేందుకు సహాయపడుతుంది. " హైడ్రా కూల్చివేతల్లో నెక్స్ట్– రంగనాథ్ కీలక ప్రకటన..!!" 5. మానసిక ప్రశాంతత నల్లేరు తాగడం ద్వారా మానసిక శాంతి పొందవచ్చు. దీని తీయని సువాసన మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. కొన్ని చిట్కాల్లో నల్లేరు చూర్ణాన్ని తలపై రాస్తే తలనొప్పి, ఒత్తిడి తగ్గుతుందని చెబుతారు. నల్లేరు చూర్ణం లేదా నూనెను మసాజ్ నూనెగా ఉపయోగించడం వల్ల నిద్రలో మెరుగుదల కనిపిస్తుంది. 6. మహిళల ఆరోగ్యానికి మేలు నల్లేరు మహిళల ఆరోగ్య సమస్యలకు కూడా ఒక శక్తివంతమైన ఔషధంగా నిలుస్తుంది. అది నెలసరి సమస్యలు, నొప్పులు, అసమతుల్యాలు వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ప్రసవానికి ముందు, తర్వాత ఆరోగ్య సంరక్షణకు కూడా ఇది సహాయపడుతుందని ఆయుర్వేదంలో ప్రస్తావన ఉంది. 7. రక్తపోటు స్థాయిలు నియంత్రణ నల్లేరు రక్తపోటును తగ్గించే గుణాలు కలిగి ఉంది. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవారికి దీని కషాయాన్ని తాగడం ద్వారా రక్తపోటు స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఈ మొక్కలో సహజ సార్లు శరీరంలోని రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. "టీడీపీకే రెండు ఎమ్మెల్సీలు – వర్మకు దక్కేదేంటి..!!" 8. చర్మ సమస్యలకు పరిష్కారం నల్లేరు చర్మ సమస్యల చికిత్సలో కూడా ఉపయోగపడుతుంది. ముఖంపై మొటిమలు, దద్దుర్లు, చర్మం ఎండిపోయినప్పుడు దీని రసం ఉపయోగించడం వల్ల మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. ఇది చర్మంపై టానిక్ లా పనిచేస్తుంది. నల్లేరు పేస్టును ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. 9. యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు నల్లేరు యాంటీ ఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి రక్షిస్తాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించడంలో కూడా సహాయపడతాయి, తద్వారా వృద్ధాప్య సమస్యలను తగ్గించవచ్చు. 10. వెన్ను నొప్పి ,కీళ్ల నొప్పి నల్లేరు వెన్నునొప్పి, కీళ్లనొప్పి వంటి సమస్యల నివారణలో సహాయపడుతుంది. దీని ఔషధ లక్షణాలు మలుపులు, ఎముకల నొప్పులను తగ్గించడంలో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. నల్లేరు అనేది మన శరీరానికి ఆరోగ్యకరమైన మరియు సమగ్రంగా ఉపయోగపడే ఓ ఔషధ మొక్క. దీని సహజ ఔషధ గుణాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తాయి.


# పాలకూర మంచిదే కానీ ఈ ఆరోగ్య సమస్యలుంటే మాత్రం డేంజర్!

సహజంగా ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఆకుకూరలలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తాయని చెబుతారు. పాలకూర, తోటకూర, బచ్చలకూర, చుక్కకూర, గోంగూర ఇలా ప్రతి ఆకుకూరలలోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతారు. అయితే కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు పాలకూరను ఎక్కువగా తినకూడదు. మరి పాలకూరను ఎక్కువగా తినకూడని అనారోగ్య సమస్యలు ఏమిటి ప్రస్తుతం తెలుసుకుందాం. పాలకూరలో ఫుల్ పోషకాలు పాలకూరలో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ప్రయోజనాలను చేకూరుస్తాయి. అయితే పాలకూర ఎక్కువగా తింటే మూత్రపిండాలలో రాళ్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు జీర్ణ వ్యవస్థ సమస్యలు, ఫుడ్ ఎలర్జీలు కూడా ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ఉన్నవారు పాలకూర తినొద్దు పాలకూరను యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు ఎక్కువగా తినకూడదు. పాలకూరలో ప్యూరిన్ అనే మూలకం శరీరంలోని యూరిక్ యాసిడ్ లెవెల్స్ ను బాగా పెంచుతుంది. దీని కారణంగా కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు, యూరిక్ యాసిడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు పాలకూరను మితంగా తినాలి. ఒక మాటలో చెప్పాలంటే వీరు పాలకూరని తినకుండా ఉండటమే మంచిది. కిడ్నీలలో స్టోన్స్ ఉంటే పాలకూర తినొద్దు కొంతమంది రక్తం పలుచబడడానికి మందులు వేసుకుంటూ ఉంటారు. అలాంటి వారు కూడా పాలకూరను ఎక్కువగా తినకూడదు. పాలకూరలో విటమిన్ కే పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తం పలుచబడే మందులతో ప్రతిస్పందిస్తుంది. కాబట్టి ఇటువంటివారు పాలకూరను తినకూడదు.




# నాగ-శౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్





నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ్గ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.



# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి



'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్‌ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.




# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్.







# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు. తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**